మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి..

నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్ట పరంగా చ్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై 8 మంది బాధితుల నుండి ఎనిమిది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అలాగే భూములకు సంబంధించిన ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు:జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు07 ప్రభాతవార్త:ప్రజావాణిలో వచ్చిన ఫిర్యా దులను పెండింగ్‌లో పెట్టవద్దని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అది. కారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 317 ధరఖాస్తులను స్వీకరించా రు. అందులో ధరణికి సంబంధించినవి 200 ధరఖాస్తులు రాగా 30 ధరఖాస్తులు వివిధ సమస్యలపై డీఆర్‌డీఏ,పంచాయతీరాజ్, మున్సిపల్, గిరిజన, సివిల్‌సప్లై, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయన్నారు. 87 ధరఖాస్తులు జిల్లాలో పనిచేస్తున్న సెకండ్ ఏఏఎన్ఎం పోస్టులను క్రమబద్ధీక రించాలంటూ ఏఏఎన్ఎం కలెక్టర్‌కు వినతి పత్రాలను అందించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతరామారావు, డీఆర్‌డీఏ పీడీ నర్సింగ్‌రావు, సీపీఓ భూపా ల్‌రెడ్డి, కలెక్టర్ పీఎస్ ఖాజామైనుద్దిన్, ఈడీఎం నరేష్, ధరణి ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

ఆల్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని

మద్దతు తెలిపిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఆల్ కాంట్రాక్టు ఎఎన్ఎం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగంలో అగ్రగామిగా నిలవడంలో ఎఎన్ఎంల సేవలు కీలకమని, కరోనా మహమ్మారి సమయంలో వెలకట్టలేని సేవ చేసిన ఘనత ఎఎన్ఎంలది. గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న రెండవ ఎఎన్ఎంలు ఎన్నో సంవత్సరాల నుంచి పర్మినెంట్ లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి అధికారులకు చివరికి మంత్రులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆల్ కాంట్రాక్టు ఎఎన్ఎంలకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వం వెంటనే ఎలాంటి రాత పరీక్షలు లేకుండా ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని జడ్పీఛైర్‌పర్సన్ సరితమ్మ డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా దగ్గర నుంచి జిల్లా ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్‌చేసి ఎఎన్ఎంలకు న్యాయం జరిగే వరకు ఎలాంటి రిపోర్టు ఇవ్వకుండా వారికి న్యాయం చేకూర్చే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పద్మ, నవీన, సువర్ణ, మారుతమ్మ, పార్వతి, భారతి, జ్యోతి, విద్యావతి, పరిమళ,లక్ష్మి, నర్మద,సుగుణ ఉన్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..

జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 102 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పెన్షన్‌కు సంబంధించిన 6 దరఖాస్తులు, భూసర్వే 7 దరఖాస్తులు, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి 89 దరఖాస్తులు వచ్చాయని తెలి పారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా స్వీకరించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్, ఇతర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అన్నింటిని జిల్లా అధికారు లు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలో దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

రైతుభీమా రూ.5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ పరిధిలోని జ మ్మిచేడు గ్రామానికి చెందిన పాండురంగ మరణించారు. వారి కుటుంబ సభ్యులకు భార్య జయశ్రీకి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రైతుభీమా ద్వారా రూ.5 లక్షల చెక్కును సోమవారం అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్‌లు నరహరి, శ్రీనివాసులు, శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ నాయకులు పాల్గొన్నారు.

రైతుభీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

కుల వృత్తులకు పూర్వ వైభోగం తెచ్చింది కెసిఆర్..!

రెండో విడత గొర్రెలను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కెటిదొడ్డి,ఆగస్టు 07 ప్రభాతవార్త : గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని సుల్తానాపురం గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. రెండో విడత గొర్రెలను లబ్దిదారులకు 6 యూనిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యేకు లబ్దిదారులు,సర్పంచ్, శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ రాష్ట్రంలో పార్టీలకతీతంగా ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సమానంగా విద్యాభ్యాసం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం 1లక్ష 20 వేల రూపాయలు ఖర్చుచేసి ప్రతి ఒక్క విద్యార్థిని చదువుకోవడానికి అండగా ఉంది అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. గతంలో ప్రభుత్వాలకు ఏ ముఖ్యమంత్రికి, ఏ ప్రధానమంత్రికి రాని ఆలోచన నేడు తెలంగాణ రాష్ట్రంలో మనసున్న మహారాజు ప్రజల కష్టాలను తెలిసిన మహనీయుడు, ఉద్యమ నాయకుడు, సీఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కలిగిస్తూ కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణ, సర్పంచ్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, యుగంధర్, నాయకులు పాల్గొన్నారు.

గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గృహ లక్ష్మి పథకం క్రింద ఇండ్లు నిర్మించుకోవడానికి

ఆగస్టు 10లోగా ధరఖాస్తు చేసుకోవాలి..

- ధరఖాస్తు ఫారాలను కలెక్టరేట్‌లో లేదా మండల అభివృద్ధి అధికారులకు అందించాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 07 ప్రభాతవార్త:తెల్లరేషన్ కార్డులు కలిగి ఉన్న పేద గృహిణిలు, ఒంటరి మహిళలు గృహలక్ష్మి ద్వారా స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ఇండ్లు లేని పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.3లక్షల ఆర్థిక సహాయం వంద శాతం సబ్సిడీపై మంజూరు చేసి స్వంత ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. ఒక్కో నియోజకవర్గం నుంచి 3వేల మంది లబ్దిదారులను ఎంపిక చేసి లబ్ది చేకూర్చుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటిల్లో ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. స్వంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేద కుటుంబ మహిళల పేరిట, ఒంటరి మహిళల పేరిట ఈ పథకం వర్తిస్తుందన తెలిపారు. రెండు గదలు ఇండ్లు ఆర్.సీ.సీతో నిర్మాణం తనకు నచ్చిన డిజైన్‌లో ఇల్లు కట్టుకోవచ్చునని, అయితే ఈ పథకం లబ్దిదారుల ఇంటిపై గృహలక్ష్మి లోగో పెట్టడం జరుగుతుందన్నారు. ఒక నియోజకవర్గంలో 3వేల కంటే ఎక్కువ అర్హత కలిగిన ధరఖాస్తులు వస్తే ఇన్‌చార్జి మంత్రి ద్వారా 3వేల మంది అర్హుల జాబితా తయారు చేసి వారికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పేద మహిళలు తగిన ఆధారాలతో ఆన్‌లైన్ ద్వారా కానీ ఆఫ్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 10 లోపల ధరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చిన ధరఖాస్తులను వెను వెంటనే స్క్రూటీని చేసే విధంగా తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు తగు ఉత్తర్వులు జారీ చేశారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

కబ్జా కోరు నుండి వనపర్తిని కాపాడుకుందాం ..!

- మూడు నెలల్లో బిఆర్ఎస్ అధికారం కోల్పోవడం ఖాయం
- ఓటమిని ముందే గ్రహించి తమ ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు, దాడులు
- కష్టం మాది, రాజభోగం ఆయనది
- పాముకు పాలు పోసి పెంచితే.. విషసర్పమై కాటు వేసింది
- కాంగ్రెస్ జన చైతన్య యాత్రలో ఎంపీ తూడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్ ,ఆగస్టు 7, ప్రభాతవార్త: వనపర్తి నియోజకవర్గానికి నాయకునిగా చెలామణి అవుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నియోజకవర్గంలోని విలువైన భూములను కబ్జా చేసి వందల కోట్ల రూపాయలను వెనకేసుకుంటున్న ఆ నేత నుండి వనపర్తి నియోజకవర్గాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జన చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ యాత్ర మొదటగా జల్లాఘణపురం మండలం సల్కెలాపురం గ్రామం నుండి మొదలై సోలీపూర్, బలిజపల్లి, గోపాల్‌పేట , వనపర్తి మీదుగా పెబ్బేరు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షో లో మేఘారెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను సహించలేకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని, వనపర్తి నియోజకవర్గాన్ని కాపాడుకునేందుకు ప్రతి తనతో కలిసి రావాలని బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మూడు నెలలు మాత్రమే తెలంగాణలో అధికారంలో ఉంటుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని ఆయన అన్నారు. వనపర్తి బీఆర్ఎస్ నాయకుడు తన ఓటమిని ముందే గ్రహించి తన అనుచరులైన సర్పంచులు, ప్రజాప్రతినిధులపై అధికారులను ఉసిగొల్పి తప్పుడు కేసులు బనాయించడంతో పాటు దాడులకు ఉసిగొల్పుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పెద్దమందడి, జల్లా ఘణపురం బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎన్నో కష్టనష్టాలకోర్చి కేవలం 45 రోజులలో సాగునీరు అందిస్తే తాను ఇంటి పేరు బదులు నీళ్ల..,అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని,కష్టం చేసిందొక రు, రాజభోగం అనుభవిస్తున్నది ఎవరో జనాలకు తెలుసని ఆయన విమర్శించారు. పాముకు పాలు పోసి పెంచితే విషసర్పమై కాలు వేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రజలలో రోజు రోజుకు ఉనికి కోల్పోతున్న ఆయన జడ్పీ చైర్మన్ మొదలుకుని వార్డు మెంబర్ వరకు అన్ని అధికారాలు తన గుప్పిట్లోనే పెట్టుకుని చలాయిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. స్థానికేతరులు తప్పు చేస్తే ఊరి అవతలి వరకు తరిమికొట్టాలని స్థానికుడే తప్పు చేస్తే వెయ్యి అడుగుల లోతులో పూడ్చి పెట్టాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. 2014 ఎన్నికలలో చెల్లని నోటుగా ఓటమి పాలైతే తమ సహకారంతో అహర్నిశలు కష్టపడి పని చేసిన తాము 2018 అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించామని, చేసిన మంచిని మరిచిపోయి తమపై విషం కక్కుతున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై కవ్వింపు చర్యలకు పాల్పడితే తాము ఊరికే ఉండబోమని తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఆయన హెచ్చరించారు. రోడ్ల విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారందరికీ రాబోయేకాలంలో తప్పనిసరిగా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. రోడ్ల విస్తరణ పేరుతో నిరుపేదల కడుపులు కొట్టారని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికలలో తమను ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఐసత్యారెడ్డి, నాయకులు సాయిచరణ్ రెడ్డి, రమేష్ గౌడ్, కౌన్సిలర్లు బ్రహ్మచారి, రాధాకృష్ణ, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

గజమాలతో మేఘారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

జన చైతన్య యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు

కుటుంబ భరోసా స్కీం చాలా అద్భుతం ..

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఆగస్టు 7, ప్రభాతవార్త: ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ ఏర్పాటు చేసుకున్న కుటుంబ భరోసా స్కీం చాలా అద్భుతమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్జీ గార్డెన్స్‌లో ఫోటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... ఫోటో గ్రాఫర్లు ఏర్పాటు చేసుకున్న కుటుంబ భరోసా స్కీం చాలా అద్భుతమని, కుటుంబ భరోసా స్కీమ్ నుండి చనిపోయిన కుటుంబానికి ఒక లక్ష 45వేలు ఆర్థిక సాయం చేయడంతో తన వంతుగా ఆ కుటుంబానికి రూ.55వేలు అందించడం జరిగిందన్నారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించడం జరుగుతుందని, భవన నిర్మాణం కోసం రూ.5 లక్షలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, కుటుంబ భరోసా ఇంచార్జీ నాగరాజు, రాజశేఖర్, శ్రీనివాసులు, చంద్రమౌళి, నిర్మలదేవి, నేతాజీ గౌడ్, వనపర్తి పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్లు రవీందర్, ప్రభాకర్, రఫీ, జబ్బార్, బుచ్చయ్య, భవాని, రాము, శ్రీనివాసులు, నాగరాజు, జానీ ,రఫీ సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

కొత్త మొల్గరలో మిషన్ ఇంద్రధనుష్ టీకాలు..!!

పాల్గొన్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.శంకర్

భూత్పూర్,ఆగస్టు 07 ప్రభాతవార్త : ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ పథకం కింద టీకాలు వేయించుకోని చిన్నారులు, గర్భిణులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం భూత్పూర్ మండలం కొత్త మొల్గరలో భూత్పూర్ మండల ఆసుపత్రి అధికారులు సిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శంకర్ పాల్గొనగా ప్రోగ్రాం ఆఫీసర్ డా.సంధ్యా కిరణ్మయి, భూత్పూర్ మెడికల్ ఆఫీసర్ డా. మొహ్మద్ అబ్దుల్ రబ్, డా. హిమబిందు, హెల్త్ సూపర్‌వైజర్‌లు యాదమ్మ, సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్, ఎఎన్ఎం విజయ పాల్గొన్నారు.

కొత్త మొల్గరలో టీకా కార్యక్రమం నిర్వహిస్తున్న భూత్పూర్ వైద్యాధికారులు, సిబ్బంది

ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజా గాయకుడు గద్దర్ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన చిత్రపటానికి సోమవారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జన నాట్యమండలి స్థాపించి జనంకోసం గొంతెత్తి పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ నిష్క్రమణ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. ఆయన భౌతికంగా దూరమైనా గద్దర్ జ్ఞాపకరాలు పాటల రూపంలో నిరంతరం గుండెల్లో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు విజయ్, రాజారెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, గద్వాల తిమ్మప్ప, వెంకన్న గౌడ్, వెంకటన్నగౌడ్, కురుమన్న, తిమ్మప్ప, గోపి, మహేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి..

అదనపు కలెక్టర్ పి. అశోక్‌కుమార్

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి దరఖాస్తులను ఆయన స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే ఆర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

ఎస్ఐ ఉద్యోగం సాధించిన తారక యాదవ్‌ను సన్మానించిన ఎంపీపీ నాగార్జునరెడ్డి

అడ్డాకల్,ఆగస్టు 7, ప్రభాతవార్త: అడ్డాకల్ మండలంలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ, వెంకటేష్ (గ్రామ పంచాయతీ డ్రైవర్) కుమార్తె తారక యాదవ్ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాలలో సివిల్ కేటగిరి జోన్ 7 జోగులాంబ పరిధిలో జనరల్ ఉమెన్ కేటగిరిలో మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. పేద కుటుంబంలో పుట్టి , చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి పేరు తెచ్చిన తారక యాదవ్‌ను అడ్డాకల్ ఎంపీపీ నాగార్జున రెడ్డి,పీఏసీఎస్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, జిల్లా జడ్పీ కో ఆప్షన్ మహిమూద్ లు శాలువాతో సన్మానించి అభినందించారు. చదువులో తారక యాదవ్‌ను ప్రోత్సహించిన తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు స్థానిక సర్పంచ్ పద్మ నరసింహ, కన్మనూరు సీనియర్ నాయకులు భీమ్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, గురు భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు వేణు యాదవ్, శ్రీధర్ యాదవ్, వార్డు మెంబర్ బాలకృష్ణ, శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐఈఓ

మద్దకల్,ఆగస్టు 07 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల మద్దకల్‌ను సోమవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎం. హృదయ రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయన కళాశాలలోని అధ్యాపకుల హాజరు రిజిస్టర్‌ను,సమయపాలనను విచారించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం వారి తల్లిదండ్రులతో మాటాలాడాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు పాఠాలు బోధిస్తూ పాఠ్యాంశాలు వారిగా పరీక్షలు నిర్వహిస్తూ ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం కృషి చేయాలన్నారు. అదేవిధంగా కళాశాలలోని సమస్యలను ప్రిన్సిపల్ ద్వారా తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థుల టాయిలెట్లను, కళాశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. రమేష్, లింగం, అధ్యాపకులు రామాంజనేయులుగౌడ్, నరసింహులు, భాగ్యలక్ష్మి, గోవర్ధన్‌శెట్టి, తిమోతి, శ్రీనాథ్, ఆంజనేయులు, రవిప్రకాష్‌శెట్టి, రమేష్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్మన్‌కు వినతి పత్రాన్ని అందజేసిన నాయకులు

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం సంస్థ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ రజక సంఘం కమిటి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమ్యూనిటీ హాల్, దోభీగాట్ నిర్మాణం తదితర సమస్యలను ఛైర్మన్ కేశవ్‌కు వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. వారి డిమాండ్లపై మున్సిపల్ ఛైర్మన్ కేశవ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ రజక సంఘం కమిటి నాయకుల సమస్యలను వెంటనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అతి త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టి. శ్రీను, మహేష్, బండల పాండు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్, జమాన్‌సింగ్, బి.వీరేష్, రవి, రజక సంఘం కమిటి నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

వనపర్తి టౌన్ ,ఆగస్టు 7, ప్రభాతవార్త: తెలంగాణ ప్రముఖ ప్రజా గాయకుడు, ఉద్యమ నాయకులు గద్దర్ అకాల మరణం కారణంగా సోమవారం పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గద్దర్ తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు. విప్లవ ప్రజా కళాకారుడు తెలంగాణ పోరాట పటిమలకు తన పాటల ద్వారా జీవం పోసిన గాయకుడు గద్దర్ అస్తమించడం అన్నింటిలో వెనుకబడిన ఆశజీవులకు తీరని లోటు అని జనసేన పార్టీ వనపర్తి జన సైనికుల నుండి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా సమస్య గొంతుకను అణచబడిన ఆశయాల నిరుపేదల ఆశల ఆయుధాలను తయారు చేసుకుని పోరాటాలకు తనదైన శైలిలో తన పాటలతో పాలకుల గుండెల్లో గుబులుని ప్రజల గుండెల్లో చైతన్యాన్ని నింపే ప్రజా యుద్ధనౌక గద్దర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు సురేష్ యాదవ్, మండల అధ్యక్షుడు ఉత్తేజ్, నాయకులు వెంకటేష్, శివ, నరసింహ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి..

రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి

అమరచింత,ఆగస్టు 7, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఇప్పటి వరకు రెడ్డి కార్పోరేషన్ మాట ఎత్తకపోవడం విచారకరమని రెడ్డి జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి రెడ్లను మోసం చేశారని ఇప్పటికైనా ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెనుకబడిన రెడ్ల కులస్తులకు ప్రభుత్వ ఉద్యోగంలో రిజర్వేషన్ కల్పించాలని, రెడ్డి కార్పోరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రంలో ఉన్న మంత్రుల, ఎమ్మెల్యేల ఇండ్లను

కేజీబీవీ బాలికల పాఠశాలలో కండ్ల కలక, సాధారణ పరీక్షలు

వీపనగండ్ల,ఆగస్టు 7, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు కండ్ల కలక , సాధరణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ... ఆర్‌బిఐ డాక్టర్ సహాయంతో విద్యార్థులకు క్యాంపు నిర్వహించామని, అదే విధంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన నిర్వహించామని, కండ్ల కలక ఉన్న విద్యార్థులు సొంతంగా ఐసోలేట్ అయి ఉండాలని దీని వలన వేరే విద్యార్థులకు కండ్ల కలక రాకుండా నివారించవచ్చునని అన్నారు. పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ... కండ్ల కలక ఉన్న విద్యార్థులను గుర్తించి వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తగిన సలహా జాగ్రత్తలు చెప్పారు. కండ్ల కలక విద్యార్థులకు సోకితే వెంటనే ఆరోగ్య కేంద్రానికి విద్యార్థుల వివరాలు ఇవ్వాలని పాఠశాల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్, ఆర్‌బిఎస్‌కె కలమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రాధ, ఎస్‌వో కేజీబీవీ రేణుక, ఏఎన్‌ఎం , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై బీజేవైఎం తహసీల్దార్‌కు వినతిపత్రం..

నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయండి

వీపనగండ్ల,ఆగస్టు 7, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం నూతనంగా నియమితులైన తహసీల్దార్ వరలక్ష్మికి శాలువాతో బీజేవైఎం నాయకులు సన్మానించారు. వీపనగండ్ల మండల చుట్టు పక్కల గ్రామాల , తండావాసి గ్రామాల విద్యార్థులు చదువుకోవడానికి చాలా దూరం ప్రయాణం చేయడం, అక్కడే వసతి గృహాల్లో ఉండడానికి ఆర్థిక స్థోమత లేక, ఇల్లు కిరాయి తీసుకుని చదువుకునే ఆర్థిక స్థోమత లేక ఎంతో మంది పేద విద్యార్థులు డిగ్రీ చదువుకు పట్టణాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేనందున యూజీ విద్యకు దూరమైపోతున్నారు. కావునా మీ చొరవతో యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీపనగండ్ల మండల కేంద్రానికి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల నిరుపేద మధ్యతరగతి విద్యార్థులకు సులభంగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్, బీజవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, ప్రతాప్ గౌడ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నాయుడు, ఓబీసీ మండల అధ్యక్షుడు మధు నాయుడు, మండల నాయకులు శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను సన్మానించిన మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి శ్యాంసుందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ధూలోపేట వీధిలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నేత కార్మికులను అక్కున చేర్చుకుని వారికి సముచిత సానం కల్పించారని చేనేత కార్మికులకు ఎల్లవేళలా బిజెపి పార్టీ వెన్నంటి ఉంటుందని చేనేత కార్మికుల కృషి వలన పేట పట్టుచీరలకు దేశంలోనే గొప్పపేరు ప్రఖ్యాతలు పొందుతుందని విదేశీ వస్తువులను వాడకుండా స్వదేశీ చేనేత కార్మికులు తయారు చేసిన దుస్తువులు వాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళామోర్చా జిల్లా కార్యదర్శి ప్రమీల, ఉపాధ్యక్షురాలు సూర్యకళ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నందు నామోజీ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళులు..

గద్దర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

గద్దర్‌కు నివాళులర్పిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

గద్దర్ అంతిమ యాత్రకు బయలుదేరి వెళ్తున్న నాయకులు

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం పోరాటం చేసి ప్రజాగాయకుడు గద్దర్ గుండెపోటుతో మరణించడంతో సోమవారం అంబేద్కర్ కళాభవనంలో డా.బిఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతికి 2 నిమిషాలు మౌనం పాటించి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శరణప్ప,ఉపాధ్యక్షులు ఆశప్ప మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గాయకుడు గద్దర్ అని ప్రజల సమస్యల కొరకు సమాజ శ్రేయస్సు జనంలోనే స్వయంగా తానే రచించి పాటలు పాడిన ప్రజాగాయకుడని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఎన్నో అద్భుతమైన పాటలను పాడిన మహోన్నత గాయకుని మరణం తెలంగాణకే తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో సిద్ధి వెంకట్రాములు,మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, గోపాల్ యాదవ్, ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షులు రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి కర్రెప్ప, ఎస్సీ ఉపకులాల జిల్లా అధ్యక్షులు చల్ల వెంకటేష్, కార్యదర్శి వెంకటయ్య, రంగప్ప, టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి శివకుమార్, సైదప్ప, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాగ్గేయకారుడికి కన్నీటి వందనం..

ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు

గద్దరన్నకు నివాళులర్పించిన జడ్పీ ఛైర్‌పర్సన్

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు, ఉద్యమకారుడు గద్దర్‌కు జోగులాంబ గద్వాల జడ్పీఛైర్‌పర్సన్ సరిత గద్దర్ చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోసి గొంగడి పాట, కాలి గజ్జెలమోత, చేత ఎర్రజెండా పిక్కటిల్లే రేల గొంతుక వసంతకాల మేఘ గర్జన కదనుతొక్కే ప్రజావాహిక జనకేతన నవ చేతన ఉత్తేజం నింపిన గద్దర్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఆయనకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ పూడూరు ఈశ్వర్‌నాయుడు, తాన్యనాయక్, మల్లెందొడ్డి మద్దిలేటి, ఇమ్మానుయేల్, ధరూర్ రవి, కెకె శేఖర్, శ్రీనివాస్‌నాయుడు, గణేష్, నరసింహులు పాల్గొన్నారు.

గద్దరన్న అంత్యక్రియలకు బయలుదేరి వెళ్లినఅంబేద్కర్ యువజన సంఘం నాయకులు

మక్తల్,ఆగస్టు 07 ప్రభాతవార్త : అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ సమాజంలోని అగ్రవర్ణ, ఆధిపత్య, అహంకారపు శక్తులతో దోపిడికి, అణిచివేతకు,అన్యాయానికి గురవుతున్న ప్రజలకు విముక్తి చేయడానికి విప్లవ పంతాయే అనులైన మార్గంగా భావించి సామాన్య ప్రజల జీవితాలను తన పాటలలో ప్రతిబింబించి,ప్రతిఘటన ఉద్యమాలకు పిలుపునిచ్చిన గొప్ప వ్యక్తి గద్దర్ ప్రతిఘటన ఉద్యమాల ద్వారానే సమాజ స్థాపన సాధ్యమని నమ్మిన వ్యక్తి. అటువంటి వ్యక్తి చనిపోవడం పేద ప్రజలకు ఎంతో తీరని లోటని చెప్పడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరం కామ్రేడ్ గద్దర్ అన్నకు చివరిసారిగా నివాళులర్పించేందుకు హైదరాబాద్‌కు బయలుదేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు బండారి వెంకటేష్, కార్యవర్గ సభ్యుడు కరెన్ శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం సలహాదారు పోలప్ప, సభ్యులు తల్వార్ నరేష్, సురేష్, క్రాంతికుమార్, గొల్లపల్లి నారాయణ తదితరులు గద్దర్ అన్న అంతిమయాత్రకు బయలుదేరివెళ్లారు.

గద్దర్ అన్నకు నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు

గండీడ్,ఆగస్టు 07 ప్రభాతవార్త : ప్రజా గాయకుడు గద్దరన్నకు సోమవారం వివిధప్రజా సంఘాల నాయకులు ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బల్సూర్‌గొండ కరుణాకర్‌రెడ్డి, చిన్న వార్వాల్ కొండమోని పెద్ద వెంకటయ్య, హస్నాబాద్ వెంకటయ్య, సుభాష్‌రెడ్డి, మనసూర్ పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొమిరే శ్రీనివాస్, వెన్నచేడ్ గొండ్యాల్ శ్రీనివాస్, జిన్నారం తండా లోకేష్‌నాయక్, చిన్న వార్వాల్ చిన్న వెంకటయ్య, గండీడ్ చిట్లపల్లి నరసయ్య, ఏదుల కేశవులు, పెద్దవార్వాల్ వడ్డెరాజు, జంగంరెడ్డిపల్లి నర్సింలు, దస్తయ్య, భిక్షపతి, కాశీం, నరసింహులు, లక్ష్మయ్య, రాజు, కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు

ఆయుధం గద్దర్ ధిక్కార స్వరం

ఉట్కూర్,ఆగస్టు 07 ప్రభాతవార్త : మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ పాలకు ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా సమస్యలపై జరిగే ఉద్యమాలకు గద్దర్ స్వరం ఆయుధంగా మారిందని, అలాంటి గొంతుక మూగపోవడం ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా కళాకారుడు,ప్రజా యుద్ధనౌకగా ఖ్యాతి గడించిన గద్దర్ మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రముఖమైనదని ఆయన ఆట పాట తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసి సబ్బండ వర్గాలను ప్రత్యేక ఉద్యమంవైపు నడిపించిందన్నారు. ఐదు దశాబ్దాల పాటు తన స్వరాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారని, ఆయన పాటే కళాకారులకు ఆదర్శమన్నారు. జానపద కళాకారులకు విప్లవ సాహిత్యాన్ని జోడించి ప్రజా సంస్కృతికి పట్టం కట్టిన గొప్ప కవి అని కొనియాడారు. ఆయన మృతి విప్లవ సాహిత్య లోకానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల తెలంగాణ విద్యావంతుల వేదిక పక్షాన సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. 07ఎంబిఎన్ఆర్ 12: తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్

కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె..

- సోమవారం 33వ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

రాస్తారోకో నిర్వహిస్తున్న సీఐటీయు నాయకులు

వనపర్తి టౌన్,ఆగస్టు7,ప్రభాతవార్త: తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగకార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుండి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 33వ రోజుకు చేరుకోవడంతో సోమవారం వనపర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రధానంగా మున్సిపల్ కార్మికుల పలెజీవో నంబర్ 60 ప్రకారం రూ.15,600, 19,500 చొప్పున రెండు కేటగిరీల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు చెల్లించినట్లుగానే గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, కార్మికులపై అనేక రకాల ఇబ్బందులు, నిర్బంధాలు ప్రయోగిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయు జిల్లా నాయకులు మదం మదన్, డి.కురుమయ్య, గోపాలకృష్ణ, నందిమల్ల రాములు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వరచారి, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు రామచంద్రయ్య, స్వామి, సతీష్, పెంటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వినతి

ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న హిందూ వాహిని కార్యకర్తలు

వనపర్తి టౌన్,ఆగస్టు 7, ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని హిందూ వాహిని ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో కు హిందూ వాహిని నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకర్ మాట్లాడుతూ... గతంలో ఉన్న కలెక్టర్‌కు,ఉన్నత అధికారులకు పలుమార్లు స్మశాన వాటిక అభివృద్ధి గురించి విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు. పట్టణంలో ఉన్న స్మశాన వాటిక ముళ్ల చెట్లతో చాలా అధ్వాన పరిస్థితిగా మారిందన్నారు. జిల్లా కేంద్రంలో హిందూ స్మశాన వాటిక కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినా నాణ్యత లేని నిర్మాణాలు చేపట్టి ప్రారంభానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఉందన్నారు. హిందువుల పట్ల సానుభూతి చూపి త్వరగా 5 ఎకరాలలో స్థలం కేటాయించి అభివృద్ధి చేయాలని, హిందూ వాహిని జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యాయన్ ప్రముఖ్ నరేష్, సోషల్ మీడియా ఇంచార్జీ హర్షగౌడ్, హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచండి..

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ - పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచండి

వీపనగండ్ల,ఆగస్టు 7, ప్రభాతవార్త: కుల వివక్ష పోరాట సమితి ఆ ధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు సాంగిక సంక్షే మ వసతి గృహాలలో ఉండే సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని రాధాకృష్ణ అన్నారు. ఇంతకుముందు పెంచిన వసతి గృహాల విద్యా ర్థులకు పెంచిన మెస్ ఛార్జీలు కెవిపిఎస్ పోరాట ఫలితమని వాం న్నారు. కానీ పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచిన మెస్ ఛార్జీలు సరిపోవని ఇంకా మెస్ ఛార్జీలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని ڈ మాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని, ఎస్ఎంఎస్ విద్యా ర్తులకు పాకెట్ మనీ పెంచలేదని, అదే విధంగా ఎస్ఎంఎస్ బాలిక ల వసతి గృహాలకు సొంత భవనాలు లేక చాలా ఇబ్బంది పడుతు న్నారని ప్రభుత్వం వెంటనే బాలికల వసతి గృహాలు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈనెల 15వ తేదీ వరకు ప్రతి సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉ న్నాయి. వాటి పరిష్కారం ఎలా చేసుకోవాలో సర్వే నిర్వహిస్తామ ని సర్వేలో వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా వెంటనే సమస్యలను పరిష్కరించేటట్టుగా ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మురళి, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు మీసాల శరత్, మండల నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

12న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి..

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి

చిన్నచింతకుంట,ఆగస్టు 07 ప్రభాతవార్త : పాత పెన్షన్ విధానాన్ని రద్దు కోరుతూ నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి ఉపాధ్యాయులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల వనరుల భవనంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనా సంకల్ప రథయాత్రకు మద్దతు ఇచ్చినటువంటి అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఇంఛార్జి రామలింగం, ఏఎంఓ దుంకుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎం చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా నాయకులు మల్లేష్, ధనుంజయ్, యాదగిరి, మండల ఇంఛార్జి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి భరత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బిజెపి ఎంపిటిసి బిఆర్ఎస్‌లో చేరిక..

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

మద్దకల్,ఆగస్టు07 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మద్దకల్ మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ ఎంపిటిసి లక్ష్మన్న బిజెపి పార్టీని వీడి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతాప్‌గౌడ్, జడ్పీటిసి రాజశేఖర్, మద్దకల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్ పాల్గొన్నారు.

వెలుగు అభ్యాసమిత్ర సంసిద్ధత కార్యక్రమ పరిశీలన..

మక్తల్,ఆగస్టు 07 ప్రభాతవార్త : మండల పరిధిలోని వర్ని కాంప్లెక్స్ పరిధిలోని ఎంపి యుపిఎస్ పంచలింగాల, ఎంపి పిఎస్ చిన్న గోపులాపూర్, ఎంపిపిఎస్ భగవాన్‌పల్లి, ఎంపి పిఎస్ ఎర్సంపల్లి పాఠశాలలో నారాయణపేట జిల్లా కలెక్టర్ మానస పుత్రిక వెలుగు అభ్యాసమిత్ర కార్యక్రమ కార్యచరణ పరిశీలనలో భాగంగా రిసోర్స్ పర్సన్లు పి. నరెందర్, లక్ష్మణ్‌లు ఆయా పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో వెలుగు అభ్యాసమిత్ర సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా లెవల్ వన్ టూ త్రీ అంశాలను, జాలిపోనిక్ కార్యక్రమాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అక్రమ చర్చి నిర్మాణం పనులు

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుస్తుల పంపిణీ

మక్తల్,ఆగస్టు 07 ప్రభాతవార్త : ఎంపి యుపిఎస్ సంగంబండ పాఠశాలలో విద్యార్థులకు వెలుగుకార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అందించిన వెలుగు నోట్ బుక్కులు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 6,7 తరగతుల బాల బాలికలకు ఉచిత దుస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ కె. రాము, ధూపం చిన్న కాశీం అలాగే పాఠశాల ఉపాధ్యాయులు యు. వెంకట్‌రాములు, రాజిరెడ్డి, పరమేశ్వరి, షాహిద్, ఫాతిమా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉప్పేరు గ్రామ బిజెపి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

ధరూర్,ఆగస్టు 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఉప్పేరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల ముఖ్య నాయకులు భీంపురం గ్రామ నాయకులు మోతిలాల్‌జీ ఆధ్వర్యంలో బజారన్న, కోటన్న, ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దిలేటి రాముడు, రమేష్, ఆంజనేయులు, లక్ష్మణ్, అంజి,కృష్ణ తదితరులకు పార్టీ కండువా వేసి జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వంటావార్పు

వెల్దండ, ఆగస్టు07 ప్రభాతవార్త: పంచాయతీ కార్మికులను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె మండల కేంద్రంలో 33వ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికులు రోజుకోక విధంగా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. అందులో భాగంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు సహపంక్తి భోజనం చేశారు. కార్యాలయం ముందు బైఠాయించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తమను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీధర్,ఉపాధ్యక్షులు విమల్‌నాయక్,మండలఅధ్యక్షులుయాదయ్య, మహిపాల్ నాయక్, బొజ్జయ్య, లక్ష్మినారాయణ, రుక్కయ్య, రామచంద్రయ్య, పరమేష్, కృష్ణయ్య, వెంకటయ్య, నరేష్, నీలమ్మ, అనుసూయ తదితరులు ఉన్నారు.

గద్దర్‌కు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, ఆగస్టు 07 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన యుద్ధనౌక ప్రజాగాయకుడు కవి గద్దర్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి యాదగిరి, నర్సింహ్మ ముదిరాజ్, ప్రసాద్, ప్రభాకర్, కృపానందం, గజిని శ్రీను, చందు, నాగయ్య, సామేల్, వెంకటయ్య, జగన్, వెంకట్, వీరేషంతో పాటు తదితరులు ఉన్నారు.

చేనేత రంగానికి చేయూత

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 07 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేనేత రంగాన్ని అభివృద్ధి చేస్తున్నదని స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్,డిఆర్‌డిఓ యాదయ్య అన్నారు. సోమవారం సమీకృత జిల్లా అధికారులు కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, నేతన్నకు భీమా, నూలు సబ్సిడి పథకం, పొదుపు పథకంలు అమలు చేసున్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలను అందరు సద్వినియోగంచేసుకోవాలని ఆయనకోరారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ కెవివిరవికుమార్, జౌళి,చేనేతశాఖ ఎడి బాబురావ్, డిఓ చంద్రశేఖర్, చేనేత, జౌళిశాఖ,చేనేత సంఘాల అధ్యక్షులు,మాస్టర్ వీవర్లు, చేనేత కార్మికులు పాల్గొని చేనేత వస్త్రాలను ప్రోత్సహించుటకు నేత కళలనూ ఆదరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి జ్ఞాపికలు అందజేశారు.

బిసిల జీవితాల్లో వెలుగురేఖ బిపి మండల్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 07 ప్రభాతవార్త : బిపి మండల్ జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణం పూలే, అంబేద్కరన చౌరస్తా సిగ్నల్ గడ్డ దగ్గర బిందేశ్వరి ప్రసాద్ మండల్ చిత్రపటానికి బిసిసేన, ఇతర ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త వడ్లని శేఖర్ యాదవ్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ ప్రదాత బిపి మండల్ కమిషన్ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబిసిలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించిన దినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా బిసిలందరు మండల్ డే జరుపుకుని మహనీయుని స్మరించుకోవాలని బిసి శ్రేణులకు పిలుపునిచ్చారు. 1978లో భారత ప్రదాని మొరార్జీ దేశాయ్ వెనకబడ్డ తరగతుల స్థితిగతుల అధ్యయనం కోసం అప్పటి పార్లమెంట్ సభ్యులు బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్‌ను ఛైర్మన్‌గా నియమించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూరు గుపల్లి కృష్ణయాదవ్, రజక సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, బహుజ నాయకులుబాలవర్ధన్‌గౌడ్, దళిత మైనార్టీ ముస్లిం సంఘం జాతీయ అధ్యక్షులు పకీర్,జాంగీర్‌పాషా,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు టైగర్ జంగయ్య, శ్రీను, బొల్లెమోని నిరంజన్, సురభి విజయ్‌కుమార్, గోపాల్, మాచారం శ్రీనివాస్, లింగంపేట శేఖర్, చంద్రమౌళి శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్, రామస్వామి, కట్ట మురళి సురభి రఘు, ఆలూరు నర్సింలు, సురభి ఆంజనేయులు, గంగాపూర్ భీమ్‌రాజ్ పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తులపై అగ్రకులాల పెత్తనం నశించాలి

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 07 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన తెలుగు రాజుపై గ్రామ పంచాయతీ దగ్గర అదే గ్రామానికి చెందిన ఇఆర్ఎస్ నాయకుడు భగవంతురెడ్డి కులహంకారంతో బూతు మాటలు తిడుతూ, చేయి చేసుకోవడం జరిగింది. సంఘటనపై బాధితుడు ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఈనెల 4వ తేదీన ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్, సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ఎద్దుల రాఘవేంద్ర ముదిరాజ్, సంఘటనపై ధన్వాడ ఎస్సై దగ్గర కేసు వివరాలు తెలుసుకుని దాడి చేసిన భగవంతురెడ్డి అనే వ్యక్తిపై చట్టపరంగా చర్య తీసుకోవాలనిఎస్సైకి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సందరవి, బాలచందర్, గువ్వలపల్లి రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 07 ప్రభాతవార్త : పాత పెన్షన్ విధానం అమలు చేయాలంటూ డిమాండ్ చేస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమించాలని సిపిఎస్ ఈయు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సనాతన బాలస్వామి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం ఈనెల 12న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉద్యమానికి సంఘీభావం తెలపాలని సనాతన బాలస్వామి కోరారు.

మద్యం తాగి పట్టుబడిన వ్యక్తులకు జైలుశిక్ష

మూసాపేట,ఆగస్టు 07 ప్రభాతవార్త: మూసాపేట మండల కేంద్రంలోని సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని కోర్టులో హాజరు పరిచారు. మూసాపేట ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను మహబూబ్‌నగర్ కోర్టులో హాజరుపరచగా వారిలో ఒక్క వ్యక్తికి జరిమానాగా రూ. 2 వేలు, మరొక వ్యక్తికి 7రోజుల జైలుశిక్ష, 2 వేల జరిమానా కోర్టు విధించిందని ఎస్సై తెలిపారు.

మీరు బాగుండాలి.. మీ కుటుంబం బాగుండాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఆగస్టు7, ప్రభాతవార్త: మీరు బాగుండాలని, మీ కుటుంబం బాగుండాలని, ఎవరి కాళ్లపై వారు నిలబడాలన్నదే సీఎం కేసీఆర్ ఆలోచన అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి 30వ వార్డు నుండి పలుస శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో బండారు ఉదయ్, కావలి రాకేష్, కార్తీక్ యాదవ్, అనిల్ నాయుడు, వినయ్ చందు, నవీన్ ఆచారి తదితర కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేరడంతో కండువాలు కప్పి మంత్రి నిరంజన్‌రెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న 4.50 కోట్ల మందిలో కేవలం వ్యవసాయం మీద ఆధారపడి బతికేవాళ్లు 2.50 కోట్ల మంది ఉన్నారని, వ్యవసాయ రంగం బలోపేతం చేయడానికి రైతుబందు, రైతుభీమా, ఉచిత కరెంటు

పార్టీలో చేరిన వారితో మంత్రి నిరంజన్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఇస్తు రైతులకు విత్తనాలు, ఎరువులకు ఇబ్బంది కలగకుండా చూసి పండించినపంటను కూడా ప్రభుత్వమే వంద శాతం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. సమాజంలో60 శాతం మంది సంతోషంగా ఉండడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మిగిలిన వారు ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉన్నారని అన్నారు. చదువుకునే వారు చదువుపై, పని చేసుకునే వాళ్లు చదువుపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. మీకు వీలున్నప్పుడు, ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ కోసం పని చేయాలని, మీ అవసరమున్న సమయాల్లో నాకు చేతనైన సాయం అడగండి సహకరిస్తాననని మంత్రి పేర్కొన్నారు. మీ కాలనీలోమంచినీరు, కరెంటు,ముఖ్యమంత్రి సహాయనిధి, సీసీ రహదారులు, మురుగునీటి కాల్వలు, ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన చర్యలు ఇతరాత్ర సహాయం అవసరం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

సులభ పద్ధతిలో విద్యాబోధన జరగాలి

●ఏఎంఓ దుంకుడు శ్రీనివాసులు

చిన్నచింతకుంట,ఆగస్టు 07 ప్రభాతవార్త: విద్యార్థులకు పాఠ్యాంశాలను అర్థమయ్యేలా సులభ పద్ధతిలో బోధించాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాసులు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల వనరుల భవనంలో ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ శిక్షణలో ఉపయోగపడే అంశాలను వివరించారు. శిక్షణలలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు అమలు చేయాలని సూచించారు. అర్థమయ్యేలా పాఠాలను బోధించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన తెలిపారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినిలు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన విద్యాబోధన విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏఎంఓ వెంట ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, జిహెచ్ఎం రామలింగం, ఎస్ఓ స్వర్ణలత, సిఆర్‌పి విజయ్‌సింహలు ఉన్నారు.

మాట్లాడుతున్న ఏఎంఓ శ్రీనివాసులు

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

చిన్నచింతకుంట,ఆగస్టు 07 ప్రభాతవార్త: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు. సోమవారం మండలంలోని పెద్ద వడ్డెమాన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై అవగాహన కల్పించారు. చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న పలు అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. సామాజిక రుగ్మతలైన అంటరానితనం, బాల్య వివాహాలు తదితర అంశాలపై కూడా తెలుసుకుని ఉండాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు. వినయంతో విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఆ దిశగా విద్యార్థులు చదువుపై పట్టు సాధించాలని ఎస్సై సూచించారు.కార్యక్రమంలో పాఠశాల జీఎస్ఎంతో పాటు ఉపాధ్యాయులు, పోలీస్ బృందాలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మునుపాలుతో వ్యాధి నిరోధక శక్తి

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని - తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన

మాట్లాడుతున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని

వనపర్తి వైద్య విభాగం,ఆగస్టు7, ప్రభాతవార్త: శిశువుకు మొదటి ఆరు నెలల్లో అవసరమయ్యే పోషకాలన్నీ సరైన మోతాదులో తల్లి ముర్రుపాల నుండి సంపూర్ణంగా అందుతాయని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గైనిక్, పిడియాట్రిక్, హెడోవోడీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...శిశువు పుట్టిన తరువాత మొదటి గంట లోపు తల్లి పాలు ఇవ్వడం ప్రారంభించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిందన్నారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తల్లిపాలు తాగే పిల్లల్లో న్యుమోనియా, అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు, విరేచనాలు అయ్యే అవకాశం చాలా తక్కువ అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా పిల్లలకు పాలు ఇచ్చే తల్లులకుకూడా రొమ్ము క్యాన్సర్,అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందన్నారు. బిడ్డకు తల్లిపాలు ఎలా పట్టించాలి, ఏఏ పద్ధతిలో పట్టించాలనే దానిపై ఆసుపత్రి సిబ్బంది డెమో చేసి చూపించడం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గైనిక్ హెచ్‌వోడీలు డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ కిరణ్, చిన్న పిల్లల వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమోహన్, ఆర్ఎంవో డాక్టర్ బంగారయ్య, గైనిక్ డాక్టర్లు హెడ్ నర్సులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతికై ఎల్లవేళలా కృషి

-జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య

వెల్దండ,ఆగస్టు07 ప్రభాతవార్త: ముదిరాజ్ సంఘం అభ్యున్నతికై ఎల్లవేళలా కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నూకం వెంకటయ్య ముదిరాజ్, జిల్లా కార్యదర్శి భయ్య మల్లయ్య ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో మండల ముదిరాజ్ సంఘంలో నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నూకం వెంకటయ్య ముదిరాజ్, జిల్లా కార్యదర్శి భయ్య మల్లయ్య ముదిరాజ్‌లను శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చేందుకు ముదిరాజ్‌లందరిని కలుపుకొని పోరాడి సాధిస్తామని, సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగాఅభివృద్ధి చెందాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ క్యాసారపు వెంకటయ్య ముదిరాజ్, మండల అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముది రాజ్, కృష్ణముదిరాజ్, బాల్‌రాజు, చంద్రయ్య, విజయ్, శ్రీనివాస్, సత్యం ఉన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నూకం వెంకటయ్య ముదిరాజ్, జిల్లా కార్యదర్శి భయ్య మల్లయ్యలను సన్మానిస్తున్న దృశ్యం

గాలికుంట వ్యాధి నివారణ టీకాలు

మక్తల్,ఆగస్టు 07 ప్రభాతవార్త: మల్దకల్ మండలం మేకల సోంపల్లి, మల్లెంబొడ్డి గ్రామాలలో ఉచిత గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం గురించి మండల పశువైద్యాధికారి డా.వినయ్ కుమార్ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా నివారణ టీకాలు వేయించుకోవాలని, పశువులకు ఉచిత నట్టల నివారణ మందులు కూడా పంపిణీ చేస్తున్నామని అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వివరించారు. 276 తెల్ల పశువులకు ,294 గేదెలకు గాలికుంటు టీకాలు వేసి, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కె. వెంకటేశ్వర్లు విఎల్ఓ, రాఘవేందర్ జెవిఓ, రాజేంద్ర విఎ, అర్జున్‌సింగ్ విఎ, రామాంజనేయులు ఒఎస్, మధు ఒఎస్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేత

కల్వకుర్తి, ఆగస్టు 07 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన మొగులాల్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెరుగైన వైద్య సేవలు చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు మొగులాల్ ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి వివరించడంతో స్పందించిన ఎమ్మెల్సీ సీఎం సహాయ నిధి నుంచి రూ.2,50 లక్షలు మంజూరు చేయించి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

వెల్దండ, ఆగస్టు 07 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కాటిక బుచ్చయ్య, తక్కళ్లపల్లి శివ కుమార్ కుటుంబాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి వ్యక్తిగతంగా అంది ంచిన ఆర్థిక సహయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు రూ.8వేల ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఎర్రయ్య, రాజు, సహదేవ్, వెంకటేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు

కల్వకుర్తి, ఆగస్టు 07 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో రఘుపతిపేట ఎక్స్ రోడ్డులో ఉన్న గచ్చుబావి దగ్గర నియోజకవర్గ అధ్యక్షులు ఎనుగొండనరేందర్ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు సామ నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోరటి అజయ్ కుమార్, సభ్యులు కమటం జయంతి, ఝాన్సీ, నవ్యశ్రీ, అలివేలు, మంగ, పావని, మణెమ్మ, గంగావతి, సాలమ్మ ఉన్నారు.

మృతుని కుటంబాలకు పరామర్శ

నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కెటిదొడ్డి,ఆగస్టు07 ప్రభాతవార్త: మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో బోరుబండి మహదేవప్ప తల్లి చంద్ర బండ అనుమక్క అనారోగ్యంతో చనిపోవడంతో వారిపార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ, అమరవాయి కృష్ణారెడ్డి, నందిన్నె మహదేవ్, రామన్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, సప్లయిర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

భూత్పూర్ మినీ ట్యాంక్ బండ్‌పై మొక్కల పెంపకం

ట్యాంక్‌బండ్‌పై మొక్కలు నాటుతున్న మున్సిపల్ సిబ్బంది, ట్యాంక్‌బండ్‌పై ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్,ఆగస్టు 07 ప్రభాతవార్త: భూత్పూర్ జాతీయ రహదారి 44కు ఆనుకుని ఊరచెరువుపై ఏర్పాటు చేసిన మిని ట్యాంక్ బండ్‌పై సోమవారం పట్టణ మున్సిపాలిటీ సిబ్బంది హరితహారం పేరిట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ పర్యవేక్షించారు.

గద్దర్‌కు ఘన నివాళి

కొత్త మొల్గరలో గదర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న గ్రామ యువకులు

భూత్పూర్,ఆగస్టు 07 ప్రభాతవార్త: ప్రజాయుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ (గుమ్మడి విఠల్‌రావు) ఆదివారం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో తుదిశ్వాస విడువగా, తెలంగాణ ప్రజలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గద్దర్ ఓ విప్లవకారుడే కాదని, ప్రజా చైతన్య కళాకారుడని పలువురు నేతలు,అభ్యుదయ రచయితలు, కళాకారులు పేర్కొంటూ ఊరూరా గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించారు. కొత్తమొల్గర గ్రామంలో గద్దర్ అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గద్దర్ అంతిమయాత్రలో పాల్గొనేందుకు దప్పులతో వెళ్లి తమ అభిమానాన్ని, ఆవేదనను చాటేందుకు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

12న ఛలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి

12న హైదరాబాద్‌లో తలపెట్టిన సభ గోడపత్రిక విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ఇటిక్యాల,ఆగస్టు 07 ప్రభాతవార్త: ఉద్యోగుల పాత పెన్షన్ సాధన కోసం ఈనెల 12న హైదరాబాద్‌లో చేపట్టిన సభకు ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న రెండురోజుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా వారితో కలిసి ఈనెల 12న హైదరాబాద్‌లో జరిగే సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన వారు సామాజిక భద్రత లేక రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ విధానం సాధించుకునేందుకు ఈనెల 12న హైదరాబాద్‌లో తలపెట్టిన సభకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి మన బలాన్ని ప్రభుత్వానికి చూపించి సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంఈఓరాజు,అమీర్‌పాషా,రవికుమార్ రెడ్డి,తిమ్మప్ప,రాముడు,గిరి,శ్రీరాములు,మహిళాఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌ను కలిసిన పిడిఎస్‌యు నాయకులు

నూతన తహసీల్దార్ వెంకటేశ్వర్లును సన్మానించిన పిడిఎస్‌యు నాయకులు

ఇటిక్యాల,ఆగస్టు 07 ప్రభాతవార్త: మండల నూతన తహసిల్దార్‌గా వెంకటేశ్వర్లు మూడు రోజుల క్రితం గద్వాల నుండి

సంగారెడ్డి, సదాశివపేట మండలాల తహసీల్దార్‌ల బాధ్యత స్వీకరణ

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తహసీల్దార్‌గా ఫరీన్ షేక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైద్రాబాద్‌లోని ఆసీఫ్‌నగర్‌లో తహసీల్దార్‌గా సేవలు అందించిన ఫరీన్ షేక్ ఉన్నతాధికారులు సంగారెడ్డికి బదిలీ చేయగా సోమవారం సంగారెడ్డి రెవిన్యూ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఫరీన్ షేక్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి ముబారక్ తెలిపారు.

సదాశివపేటలో..

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా కే సరస్వతి సోమవారం బాధ్యలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ తహసీల్దార్‌గా సేవలు అందించిన సరస్వతిని సదాశివపేటకు ఉన్నతాధికారులు బదిలీ చేయగా సోమవారం పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ సమస్యమలు లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన తక్షణమే విఆర్‌ఓ, విఆర్‌ఏలతో ప్రత్యేకగా మావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేశం, ఆర్ఐలు గణేష్, గంగాధర్, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన మీ-సేవా నిర్వాహకులు

మనూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా మల్లేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లేష్‌కుమార్‌ను మీ-సేవా నిర్వాహకులు ఘనంగా సన్మానంచి తమను తాము పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తాజుద్దీన్, మీ-సేవా నిర్వాహకులు శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: పట్టణంలోని 12వ వార్డు పాతకేరిలో ఉషాకరిణ్ యూత్ భవనంలో సోమవారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు నేతృత్వంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవగాహన సదస్సును తహసీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు కార్డులో చిరునామ మార్పు, పుట్టింటి నంచి అత్తారింటికి వచ్చిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులిమామిడి రాజు సూచించారు.

జోగిపేట క్లాక్‌టవర్ వద్ద..

జోగిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త: ఓటు హక్కు అవశ్యకతను వివరించేందుకుగాను జోగిపేటలో నాలుగు పోలింగ్‌బూత్‌ల పరిధిలోని ఓటర్లకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జోగిపేటలోని 201, 202,193,194 పోలింగ్‌స్టేషన్ల పరిధిలోని ఓటర్లకు క్లాక్‌టవర్, బసవేశ్వర చౌరస్తా వద్ద బిఎల్‌వో రమేష్, విఆర్ఏ వంశీక్రిష్ణ, దప్పు యాదయ్య, క్రిష్ణ ఓటర్లకు అవగాహన కల్పించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యతను గుర్తెరికగి అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

సదాశివపేటలో ఘనంగా చేనేత దినోత్సవం

పట్టణంలో చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: పట్టణంలో సోమవారం చేనేత సహకార సంఘం భవనంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. చేనేత సహకారం సంఘం అధ్యక్షులు చింత గోపాల్, బిఆర్ఎస్ యువ నేత చింత సాయినాథ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గడీల గణేశం, పట్టణ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, మాజీ అధ్యక్షులు పాస్కంటి మల్లేశం, సంఘం కార్యవర్గ సభ్యులు చిలువేరి వెంకటేశం, చింత ఆనంద్‌కుమార్, గోనె శంకర్, పోలప్రభు, ఈశ్వర్, మార్కండేయ దేవస్థానం చైర్మన్ చిలువేరి రవికుమార్, అడ్డగడ్డ మనోహర్, మునిపల్లి మనోహర్, మునిపల్లి రామకిష్ణ, గుజ్జరి శంకర్, రుద్రమాణయ్య, చిట్ల నర్సింలు, మధనాల నర్సింలు, న్యాలం ఫణికిష్ణ, కొంగరి ప్రభు, రూమాండ్ల రాజు, బిజ్జరాజు, పండల జగదీశ్వరం, అమృతం స్వామి, చేనేత కార్మికులు గంగ శిద్రాములు, నాడం పండరి, అంబదాస్, చంద్రమౌళి, కర్నాటి కళావతి, రుక్కుబాయి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు చేనేత కార్మికులను సంఘం తరఫున ఘనంగా సన్మానించారు.

మోకిలను మున్సిపాలిటీగా చేయడం తగదు

మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్ రత్నం

శంకర్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: మోకిలను చుట్టుపక్కల గ్రామాలతో కలిపి మున్సిపాలిటీగా చేయడం తగదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. శంకర్‌పల్లిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మోకిలను కేంద్రంగా చేసుకుని కొండకల్, శేరిగూడ, దొంతన్‌పల్లి, గోపులారం, ఇరుకుంట తండా, కాకర్ల గుట్ట తండా, పొన్నగుట్ట తండా, మహరాజ్‌పేట్, జన్వాడ, మీర్జాగూడ, మియాఖాన్ గడ్డ, ఇంద్రారెడ్డినగర్ తదితర గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీగా చేయాలన్న ప్రతిపాదన వల్ల పేదలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. పేదలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నారు. మోకిలలో కలుపుతామన్న అన్ని గ్రామాలు దూరంగా ఉన్నందున వాటిని గ్రామాలుగానే పరిగణించాలని కోరారు. గ్రామానికి గ్రామానికి మధ్య దూరం కూడా సుదూరంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీ అయితే ఇంటి పన్నులు పెరుగుతాయని, ఇంటి నిర్మాణ ఖర్చులు పెరుగుతాయని అన్నారు. ప్రజల తరఫున అవసరమైతే మంత్రి కెటిఆర్‌ను కలుస్తామని, సమస్యను వివరిస్తామని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రజల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, మోకిల మాజీ ఎంపిటిసి యాదయ్య, నాయకులు బయన్న, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న అనుభవాలను పంచిన దవార్స్

హైదరాబాద్‌లోని మహోన్నత సాంస్కృతిక వారసత్వాన్ని వేడుక చేస్తూ ది వార్స్ స్టేక్యూరియస్ హెచ్‌క్యూ నగరవాసులను ఆకట్టుకుంది. ఆసక్తికరమైన భాగస్వామ్యం,చిరస్మరణీయమైన పదర్శనలతో శిల్పాహిల్స్‌లోని గ్యాలరీలో జరిగిన కార్యక్రమం నగర వాసులకు వినూత్న అనుభవాలను అందించింది. లీనమయ్యే సంగీతం, మహోన్నత నృత్యం మరియు ప్రయోగాత్మక వర్క్‌షాప్‌తో ఈ ఆధునిక మరియు సాంప్రదాయ కళాత్మక వ్యక్తికరణల యొక్క మహోన్నత కలయికను చూస్తారు. సంగీత పరిశ్రమలో అనుభవజ్ఞుడు ఎలక్ట్రానిక్ సంగీత నిర్మాత మూర్తోవిక్ వురఫ్ శ్రీరామ మూర్తి 18 సంవత్సరాలుగా సంగీతాన్ని చేస్తున్నారు.

ఉద్యమ కెరటం గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్న తీన్మార్ మల్లన్న టీం

తెలంగాణ సాధనలో గద్దర్‌ది కీలకపాత్ర

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: ఉద్యమ కెరటం, ప్రజా గాయకుడు గద్దర్ (గుమ్మడి విఠల్) మృతి తీరని లోటన మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు విచారం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంతాప సభను ఏర్పాటు చేసి గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పేదల కోసం ఆహర్నిషలు కృషి చేసిన గద్దర్ సేవలను కొనియాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కెరటంగా పని చేశారని, తన పాటలతో ప్రజలను చైతన్య వంతులను చేయడంతో గద్దర్ కృతార్థులయ్యారని కొనియాడారు. గద్దర్ మృతి తెలంగాణకు తీరిన లోటన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులజయ్య, ఎస్ ఏకానంద్ నర్సింలు, శివశంకర్, రమేష్, ప్రభు, ప్రకాష్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకుల ఒంటెద్ద పోకలను ప్రశ్నించే స్వరం మూగబోయిందని, తెలంగాణ సాధనకు కాలికి గజ్జె కట్టి ప్రజలను తన పాటలతో ఉత్తేజు లను చేసిన ప్రజా కవి, గాయకులు గద్దర్ (గుమ్మడి విఠల్) మృతి భారత దేశానికి తీరని లోటని ఉమ్మడి మెదక్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు నవ య రాచిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. దివికేగిన గద్దను తెలంగాణ ప్రజల గుండెల్లో కలకాలం మిగిలిపోతారన్నా రు. గద్దర్‌తో తనకు ఉన్న అనుభంధాన్ని గుర్తు చేసుకు న్నారు.

గద్దర్‌కు నివాళులు అర్పించిన తీన్మార్ మల్లన్న టీం

మునిపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త: ప్రజా విప్లవ కారుడు గద్దర్‌కు (గుమ్మడి విఠల్) తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని కంకోల్ గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనలో గద్దర్ పాడిన పాటలకు ప్రజలు చైతన్యవంతులయ్యారన్నారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటి సభ్యులు రమేష్ యాదవ్, మొగులు నాగేష్, నరసింహ, అశోక్, శ్రీనివాస్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కమలం చెంతకు 'మంజులక్క'..!

రెండు మూడు రోజుల్లో మంజులక్కకు హస్తిన నుండి పిలుపు -సామాజిక సేవకురాలిని గుర్తించిన కమలం

ఇటీవల నియోజకవర్గ యువతతో ఒక్క బైక్ ర్యాలీలో పాల్గొన్న మంజూలరెడ్డి (ఫోటో)

హుస్నాబాద్,ఆగస్టు7,ప్రభాతవార్త

సామాజిక సేవకురాలిగా పేరు ప్రతిష్టను గడించిన కర్ణకంటి మంజులారెడ్డికి దేశ రాజధాని ఢిల్లీ నుండి పిలుపు అందినట్లు విశ్వసనీయంగా అందిన సమా చారం మేరకు తెలిసింది. ఈ మేరకు రెండు మూడు రోజుల్లో అందిన పిలుపు మేరకు ఢిల్లీకి వెళ్ళి కమలం కండువాను కప్పుకోనున్నట్లు సమాచారం. గత నాలుగు దశాబ్దాల కాలంనాటి నుండి సామాజిక పేవలో కర్ణకం టి మంజులారెడ్డి నిమగ్నమయి పేద బడుగుబలహీ నవర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సేవలందిస్తు న్నారు. సామాజిక కాయ్యక్రమాలతో పాటు విద్య,యువ తకు క్రీడల్లోనూ రాణించేలా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా మహిళాలోకాన్ని ఒకతాటిపైకి తెచ్చి పలు మహిళా కార్యక్రమాల్లో వారిని నిమగ్నం చేసేలా పురికొల్పి చేయూతనిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయజనతాపార్టీకి వస్తున్న ఆదరణను చూసిన మంజులక్క ఒక దశలో ఎనాడో బిజెపిలో చేరాలని భావించినా కొంతమంది బిజెపి స్థానిక క్యాడర్ సహకరించకపోవడంతో గమ్మున ఊరు కున్నారు. దాంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఒకింత ప్రభావితం చేస్తున్న ఈటెల రాజేందర్ మనిషిగా చెప్పు కుంటున్న వ్యక్తి బిజెపిలో ఉంటు ఓదార్పుయాత్రలు చేస్తూ మంజులక్కకు పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తుడటంతో పరిస్థితులను బట్టి అడుగులు వేసారు.

ఈ నేపథ్యం లో బిజెపి ఈటెల మనిషిగా చెప్పుకుంటున్న వ్యక్తి ఒక్క బియ్యం సంచులు ఇస్తూ ఓదార్పుయాత్రలకు పరిమితం కావడం మంజులక్క సాంఘిక సేవా కార్యక్రమాల్లో దూసుకుపోవడం మంజు లక్క పట్ల బిజెపి అధిష్టానం కన్నుపెట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యం లో సామాజిక సేవకురాలు మంజులక్క ఓ మారు బిజె పి అధిష్టానాన్ని కలిసివచ్చినట్లు సమాచారం. తనకు పార్టీలోకి వస్తే సముచితమైన స్థానంతో పాటు శాసన సభకు రంగంలో నిలిచేలా అవకాశం కల్పించాలని అమిత్‌షా దృష్టికి రాగా శ్రద్ధగా అమిత్‌షా ఆలకం చినట్లు సమాచారం.

ఈ మేరకు అమి త్‌షా మంజులక్క విషయంపై హుస్నాబాద్ నియోజ కవర్గంలో ఆరా తీసి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ విషయంపై చాలాసార్లు ఢిల్లీ అధిస్థానం సర్వే నిర్వహించి ఒక నిర్ణయానికి వచ్చి మంజు లక్కను పిలిచేందుకు సన్నద్ధమైనట్లు అందిన సమా చారం మేరకు తెలిసింది.

గిరిజన తండాల వ్యవసాయక్షేత్రాల్లో కర్రలు కరెంట్ స్థంభాలుగా మారిన వైనం

కర్రలే కరెంట్ స్థంభాలు..!

అక్కన్నపేట,ఆగస్టు7,ప్రభాతవార్త : ఆర్థికంగా ఎంతో ఎత్తుకు ఎదిగిన తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌శాఖకు మాత్రం ఆర్థికలోటుతోనే ఇంకా తల్లడిల్లుతోంది. వారికి విద్యుత్‌స్థంభాలు అందుబాటులో లేక కర్రలను ఊతమిచ్చేలా చేసుకుంటూ అక్కడి తండగిరిజన రైతులకు భూమిలో కర్రలను పాతుతూ లూజ్‌లైన్‌లను బగిస్తుండటంతో అటువైపు వెళ్ళాల్సిన వాహనదారులకు ఇబ్బందిగా మారుతోంది. లూజ్‌లైన్‌ల సరిపెట్టేందుకు విద్యుతశాఖ అధికారులకు కరెంట్‌పోల్స్ దొరకడంలేదా అని గిరిజనం ప్రశ్నిస్తున్నారు. ఈ కర్రలు మైసమ్మవాగుతండ పరిధిలోని బోదరవాగుతండకు వెళ్ళే దారిలో ప్రత్యక్షపమవుతున్నాయి. ఈ విషయంపై విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపే దిశగా అడుగులు వేయాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న మంత్రి హరీష్‌రావు

బిజెపి మాజీ రాష్ట్ర నేత జంగం గోపి

విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి మాజీ నేత జంగం గోపి

జహీరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల అమాయకత్వాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆసరాగా చేసుకుని నియోజకవర్గం లోని అన్ని విషయాల్లో ఆదిపత్యాన్ని చాలాయిస్తూ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని బిజెపి మాజీ రాష్ట్ర నాయకులు జంగం గోపి విమర్శించారు. సోమ వారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జంగం గోపి మాట్లాడుతూ స్థానిక పరిశ్రమల్లో సిద్దిపేట వాసులకు ఉద్యోగాలు ఇప్పించుకుంటున్నారని మండిపడ్డారు. స్థానిక నిరుద్యోగులను వారి కింద కాం ట్రాక్టు కార్మికులుగా పనిచేసేలా కుట్రలు పన్నుతున్నారన్నారు. జహీరాబాద్ శాసన సభ ఎస్సీలకు రిజర్వు అయినా వారి ప్రమేయం లేకుండానే మంత్రి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఎన్నికల సమయాల్లో పంట రుణాల మాఫీ, దళిత బంధు, రైతు బంధు పథకాలను అమలు చేస్తూ ప్రజలను బిఆర్ఎస్ వంచన చేస్తోందని దుయ్యబట్టారు. దళిత బందు కేవలం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అనుచరులకు మాత్రమే మంజూరు చేస్తున్నారని, అర్హులైన పేద దళితులకు అన్యాయం జరుగుతున్నా అధికారులకు కనువిప్పు కల్గకపోవడం విస్మయాన్ని కల్గొస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

-జడ్పిచైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి

కందుకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త: గ్లోబల్ వార్మింగ్‌ను కాపాడుకోవడం ద్వారానే ప్రాణికోటి మనుగడ సాఫీగా సాగుతుందని దానికోసం ప్రభుత్వాలు చేపడుతున్న క్యాక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని జెడ్పి చేర్పర్సన్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ అధికారం చేపట్టిన నాటినుండి దీర్గకాలిక ప్రయోజనా లను దృష్టిలో పెట్టుకుని కార్యాచరన రూపొందించుకుని పనిచేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకై తొలుత మిషన్ కాకతీయ ద్వారా భూగర్భజలాల అభికి చెర్వులను కుంటలను పురబివృద్ధి చేయడం వర్షం నీటిని అదిమిపట్టుకొవడం జరిగిందన్నారు. హరితహరం కార్యక్రమం ద్వారా అంతరిస్తున్న వృక్ష సంపదను పెంపొందించడం జరుగుతుందన్నారు. ప్రాణికోటి మనుగడలో గాలిచ నీరు ప్రధానమైనవని పంచభూతాలలో ఈ రెండు ప్రత్యేక మైనవన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలో ప్రజలు బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే అదర్వంగా నిలుస్తుందన్నారు. జిల్లా లో జెడ్పి నిదులు రూ 100 కోట్ల రూపాలయతో గ్రామీణాభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి సాదిస్తేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చేందుతుందని ప్రధానంగా పారిశుద్యం, తాగునీరు, వంటి కార్యక్రమాలను ప్రాదాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభవృద్ధికోసం పనిచేస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని దానిద్వారానే ఇదిసాద్య మైందని పేర్కొన్నారు. తెలంగాణలో మల్లి కేసిఆర్ నాయకత్వం లోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కంగ్టిలో పోరు యాత్రకు ర్యాలిని జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

సంక్షేమ వసతి గృహాల్లో పోరు యాత్ర

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాహుల్

కంగ్టి, ఆగస్టు 7, ప్రభాతవార్త: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వసతి గృహాల్లో పోరుయాత్ర కార్యక్రమాని మండల కేంద్రమైన కంగ్టిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్రను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సతీస్, మండల అధ్యక్షులు రాహుల్‌లు మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులు సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెనూను అమలు చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థి సంఘం నాయకులను నల్లవాగు గురుకులలోకి రానివ్వకపోవడాన్ని ఇందుకు ఉదహరించారు. గురుకులం ప్రిన్సిపాల్‌పై అనేక అవనీతి ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. అవినీతిని ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్‌పై ఆర్‌డిఓ మెతక వైఖరి ప్రదర్శించడం సరికాదని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌పై వెంటనే చర్యలు తీసుకోకుంటే ఆర్‌డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నతీష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, శ్రీరాం, కంగ్ట మండల అధ్యక్ష, కార్యదర్శులు పవన్, శ్రీకాంత్, నాయకులు ప్రశాంత్, జాన్‌సన్, నవీన్, సుమంత్, శివకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై సామాగ్రి అందించాలి

విలేఖరులతో మాట్లాడుతున్న తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య నాయకులు

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: రైతులకు వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ మంజీర రైతు సమఖ్య రాష్ట్ర అధ్యక్షులు టి పృథ్వీరాజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పంటల సాగుకు అవసరమైన ట్రాక్టర్లు, తైవాన్ పంపులు, నాగలి తదితర పరికరాలను సబ్సిడీపై అందిస్తే రైతులు ప్రయోజనం పొందు తారన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడకతప్పడం లేదని విచారం వ్యక్తం చేశారు. రైతుల భూముల ధరలు పెరిగినందున బ్యాంకులు పంట రుణాలను ఎకరానికి 1 లక్ష రూపాయలను పంట రుణాలుగా అందించాలని డిమాండ్ చేశారు. రైతు బంధు చాలామంది రైతులకు అందడం లేదని, వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుని రైతులందరికి రైతు బంధు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు జగదీశ్వర్, శేఖర్, సంగిశెట్టి, పి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలో మందిపల్ యువకులు

చౌడపూర్ ఆగస్టు7,ప్రభాతవార్త : స్వచ్ఛంద సేవలో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మందిపాల్ వి ఫర్ యూ యూత్ సభ్యులు సంటి అజయ్,సింగరమోని శ్రీకాంత్,ప్రేమ్ కుమార్ గౌడ్, కల్లేతి మదన్ కుమార్,ములుగు జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీలో పాల్గొన్నారు.భారీ వర్షాలకు నష్టపోయిన పస్ర,మేడారం,నార్లపూర్,గ్రామాలలో హెచ్ఎం టీవి మరియు ప్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు,దుస్తులు పంపిణీ చేసి ఆదర్శంగా నిలించారు. అంతకు ముందు కూడా మండల పరిధిలోని మందిపాల్ గ్రామా నికి చెందిన యువకులు కరోనా సమయంలోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి మెప్పును పొందారు.

యంత్రంలో ఎరువులు వేసే పద్ధతిని రైతులకు చూపిస్తున్న దృశ్యం

యంత్రాలతో ఎరువులు వేస్తే ఖర్చు తగ్గుతుంది

ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత

జోగిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త: యంత్రాలతో ఎరువులు వేయడంవల్ల రైతులకు అయ్యే ఖర్చు చాలామట్టుకు తుగ్గుతుందని సంగుపేట ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత రైతులకు సూచించారు. సోమవారంనాడు కన్‌సాన్‌పల్లి గ్రామంలో రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎరువులు వేసే పరికరం గురించి రైతులకు వివరించారు. దీని ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియచేశారు. ఈ యంత్రం ద్వారా మొక్కకి తగిన మోతాదులో ఎరువు అందటంతోపాటుగా మొక్కకు తొందరగా అందుతుందన్నారు. కూలీల ఖర్చు తగ్గుతుందని తెలిపారు. దీనిని కంది వ్యవసాయ కళాశాల వారు రూపొందించారని వారు పేర్కొన్నారు. గ్రామ సర్పంచు యాదాగౌడ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కన్‌సానపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

మహిళాలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ నాగమణి

అల్లాదుర్గం, ఆగస్టు7,ప్రభాతవార్త: బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు బిడ్డకు పట్టడంతో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా అధిగమించవచ్చని అల్లాదుర్గం సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. మండలకేంద్రమైన అల్లాదుర్గం వేంకటేశ్వర ఆలయంలో తల్లిపాల వారోత్సవాల సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ శక్తి మహిళ సాధికారత కేంద్రం అధికారులు మహిళలు బాలింతలకు లైంగిక వేధింపుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి కేంద్రం మెదక్ కోఆర్డినేటర్ కవిత, అల్లాదుర్గం సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ, టీచర్లులు, బాలింతలు పాల్గొన్నారు.

ఝరాసంగంలో ...

ఝరాసంగంలో తల్లిపాల వారోత్సవాలను జరుపుకుంటున్న దృశ్యం

ఝరాసంగం, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి బాధ్యులు కార్యక్రమానికి హాజరైన గర్భిణీలకు, బాలింతలకు పలు సూచనలు చేశారు. బిడ్డ పుట్టగానే విధిగా తల్లిపాలను పట్టించాలన్నారు. బిడ్డ 6 మాసాలు ఎదిగే వరకు విధిగా తల్లిపాలను తాగించాలని, ఆరు మాసాల తరువాత తల్లిపాలతో పాటు ప్రత్యామ్నాయ ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్, అంగర్‌వాడి టీచర్లు సమర్థ, సుగుణ, నాగమణి, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

కడ్తాల్ అభివృద్ధ